కథానిక:

అవతలి గట్టు

— శ్రీ కె. వి. సుందర్

రైలు గేటు పెట్టి కూర్చుంటూ వచ్చి కూర్చున్న స్టేషన్‌లో ఆగిపోయింది. నేను ఓ చేత్తో సూట్‌కేస్ పట్టుకొని మరో చేత్తో ఎక్కుతున్న జనాన్ని తోసుకుంటూ రైలు దిగాను. స్టేషన్ బయటపడగానే 'బా బూ, రిక్షా కావాలా!' అంటూ ఓ పండు ముదుసలి రిక్షా ముక్కల్ని గలగల లాడిస్తూ అడిగాడు. సరే, చేరం అడి రిక్షా చేసుకొని బస్సు స్టాండుకు బయలు దేరాను. పోలవరంలో మా పెదనాన్న గారింటికి వెళ్ళి చాలా సంవత్సరాలైంది. చిన్నప్పట్నుంచి నేనంటే ఆయనకు తగని ప్రేమ. నేను ఉద్యోగానికి కలవు పెట్టి మా ఊరు వచ్చానని తెలుసుకొని మా పెదనాన్న నన్ను వాళ్ళ ఊరు రమ్మని ఉత్తరంలో పదే పదే కోరాడు. పెద్దల మాట తిరస్కరించడం భావ్యం కాదనిన్నీ, అదీగాక ఆయన్ని చూడాలనే కోరిక నాకూ జనించడంచేతను ఈ ప్రయాణం పెట్టుకొన్నాను. ఉద్యోగమంటూ ఒకటి ఏర్పడిన తరువాతి ఎప్పుడు పడితే అప్పుడు కలవ లనేది దొరకవు కనుక అవకాశం లభించినప్పుడే వాటిని పొదీగా వాడుకొని ముఖ్యమైన బంధు, మిత్రుల్ని కలుసుకోవాలి కదా మరి!

రిక్షా దిగి పోలవరం బస్సు ఎక్కబోతుండగా ఎక్కణ్ణుంచో పెద్ద కలకలం బయలుదేరినట్టు ఒకసారే అనేక మానవ కంఠాలు గొంతెత్తి అరిచినట్లయి అదిరిపడి వెనక్కి తిరిగి చూశాను. చింకి చొక్కాలవాళ్ళు, బక్క పరలవాళ్ళు, లోతు కళ్ళ వాళ్ళు, జుత్తుకు తైలసంస్కారం లేని వాళ్లు, మాసిన గడ్డాలవాళ్ళు అనేక మందిచేతుల్లో ఏవో అట్టలు పట్టుకొని భూనభోంతరాళాలు దద్దరిల్లేట్లు అరుచుకుంటూ ఊరేగింపుగా వస్తున్నారు. ఇలాంటి వాళ్ళను చూస్తే నిజంగా నాకు ఒళ్ళు మండుకొచ్చేస్తుంది. నిరాశాలవల్ల, ప్రదర్శనలవల్ల మానవ జీవితాంతి స్థులలో ఏవో మార్పులు వస్తాయని భ్రమలు పోతున్నవాళ్ళను చూస్తే మరో చెంపజాలికూడా కలుగుతుంది. పూర్వజన్మలో ఎవరెవరు ఎన్ని పాప పుణ్యాలు చేసుకున్నారో అవన్నీ ఈ జన్మలో అనుభవించి తీరవలసిందే కదా! ఇలా అనుకుంటూ దగ్గర పడుతున్న ఊరేగింపును మరోసారి పరిశీలనగా చూద్దామనుకదా నాకో ఆశ్చర్యం వేసింది. ఆఊరేగింపుకు అగ్రభాగాన నిలిచి నాయకత్వం వహిస్తున్న ఆ వ్యక్తి కొంపతీసి వామనరావు కాదు కదా! ఏమిటి చెప్మా! నా మనసిలా పెడదార్లు తొక్కుతుంటేం? మాణిక్యంలాంటి వామనరావు, బృహస్పతిలాంటి వామనరావు - అన్నిటికంటే ఒకప్పుడు నా ఆప్తమిత్రుడైన సుకుమారుడు వామనరావు ఈ కొచ్చుకుంటు రాదకీయాల్లోకి దిగుతాడా? ఊహూం అలా ఒక్కనాటికీ జరగదు. కాని... కాని...అదేమిటి చెప్మా అతడలా నాకేసి చూస్తాడేం? పొరపడలేదు కదా! అరే ఆగిపోయాడే! అదేమిటి నా దగ్గరకొచ్చేస్తున్నాడే!

"అలా బెదిరి చూస్తావేం? నన్ను మర్చిపోయావా మరీ" అన్నాడతడు నా భుజంతట్టి. ఎంత మధురమైన కంఠస్వరమది! ఎన్ని మిది సంవత్సరాల అనంతరం విన్న, ఆ కంఠాన్ని నే నెలాగు మర్చిపోగలుగుతాను? నా లో ఉద్వేగం పెల్లుబికింది. అతన్ని గాఢంగా ఆలింగనం చేసుకొన్నాను.

నేను మాట్లాడు దోతుండగా అతను అడ్డు పడి "నాకిప్పుడు కొంచెం పనుంది. ఈ కుర్రాడితో మా ఇంటికి వెళ్ళు. మరో రెండు గంటల్లో వచ్చేస్తాను. మాట్లాడుకుందాం" అని ముక్తసరిగా చెప్పి, నా సమాధానం కోసమైనా ఆగకుండా అతడు బిరబిరా నడిచి ఊరేగింపులో కలిసిపోయాడు. నాకు నిజంగా అప్పట్లో అతనిమీద కోపం వచ్చి బస్సు ఎక్కాను.

నన్నువాళ్ళింటికి తీసుకెళ్ళడానికి నియమించబడిన కుర్రవాడు నన్ను చూచి, "ఏవండీ, ఇంటికి రారా?" అని జాలిగా అడిగాడు. "ఊహూం రాను" అని చెప్పి, కండక్టరుకు డబ్బులు ఇవ్వడానికి జేబులో చేయి పెట్టాను. ఇందాక వామనరావు కంఠం వెలువరించిన శబ్ద తరంగాలు ఇంకా నా హృదయ ఫలకం మీంచి అంతరించిపోలేదు. అవి నా హృదయ వీణను మీటి గతించిన జ్ఞాపకాలను రేపాయి. కంసులాంటి అతని కంఠాన్ని, మంచులాంటి అతని మనసుని ఎన్ని యుగాలకు తిరిగి వినగలుగుతానో, కనగలుగుతానో కదా! ఈ ఆలోచన నా మెదడులో మెదలగానే నా జోలిలో పెట్టిన చేయి తీసేసి, సూట్‌కేస్ పట్టుకొని బస్సుదిగాను. కండక్టరు నాకేసి బిత్తర చూపులు చూస్తుండగా నేను కుర్రాడి వెంటపడి అక్కణ్ణుంచి నడిచిపోయాను. హైస్కూలు రోడ్డుదాటి సందుగొందుల వెంటపడి ఓ పూరింటి ముందుకొచ్చి నిలబడ్డాను.

ఆ ఇంటి పరిసర ప్రాంతమంతా నాసా గలీజుగా ఉంది. ఇంటిముందే మురుగుకుండీ ప్రవహిస్తూ నానీళ్ళ రంధ్రాలను దుర్వాసనతో బ్రద్దలు చేస్తోంది. ఆ కుండీదగ్గర నించొని చొప్పదంటుతో. ఓకుర్రాడు మురికి నీళ్ళను కెలుకుతున్నాడు. అంతలో ఆ కుర్రాడి అక్కబాబోలు వచ్చి "అమ్మ కోప్పడుతుంది. ఇంట్లోకి పద" అంటూ ఆ కుర్రాణ్ణి బరబరా లాక్కుపోయింది.

ఆ కుర్రాడు ఇంట్లోకి వెళ్లి నా విషయం చెప్పాడుకాబోలు లోపలికి రమ్మని నాకు ఆహ్వానం వచ్చింది. ఇటువంటి పూరింటిలో నేనింతవరకు అడుగుపెట్టి వుండలేదు. ఇలాంటి శిక్షను నా జీవితంలో భగవంతుడు-మరింకెప్పటికీ ఇవ్వకూడదని ప్రార్థించుకొంటూ లోపలికి వెళ్లాను.

ఓ పడకకుర్చీచూపి "ఇందులో కూచోండి" అన్నాడు కుర్రాడు. ఆ కుర్చీ ఎప్పుడో తాతలనాటి దనుకుంటాను. చాల అసహ్యంగా ఉంది. కుర్చీగుడ్డ మడ్డికారుతూ భరించరాని గవులుకొడుతోంది. ఏంచెయ్యడంరా భగవంతుడా అని ఇక విధిలేక వేరు గతిలేక ముక్కు మూసుకొని ముళ్ళ మీద మాదిరిగా ఆ కుర్చీలోనే అంటి అంటకుండా కూచున్నాను.

ఆ హాలుని ఓ తడికె రెండు భాగాలు చేసి గణితశాస్త్రప్రకారం రెండు గదులుగా పరిగణనలోనికి తీసుకొచ్చింది. మొదటి గదినిండా సామాన్లువిరజిమ్మినట్లుగా ఉన్నాయి. గోడలు చౌడుకారి చూడ్డానికి ఎబ్బెట్టుగా ఉన్నాయి. ఆ గదిలో ఓ ఊయల వేలాడుతోంది. అందులోంచి పాపడు గిలకల్ని తిప్పుతూ గరగర శబ్దం అవుతోంటే విని కేరింతలు కొడుతున్నాడు. నేను అటుకేసి చూస్తూ ఆ అనందాన్ని పంచుకొంటున్నాను.

ఇంతలో తడికె వెనకనుంచి ఓ తియ్యటి కంఠం "నుంచునేళ్ళు కావాలండీ?" అని అడిగింది. స్పష్టిలో స్త్రీకి ఇటువంటి తియ్యటి గొంతును భగవంతు డెందుకు ఏర్పాటుచేశాడు. మగవాళ్ళకుకూడా అటువంటి గొంతునిస్తే దాని సొకు మార్యం, మార్దవం పాడైపోతుం దనుకున్నాడా? ఏమైతేనేం? ఆప్రశ్నలో నేను ఉలికిపాటు పడి "ఊహూం. అక్కర్లేదు ... ఆంకాలాలి" అనితడబడి చెప్పాను.

పాపం ఆ ఇల్లాలు నా అవస్థకు లోలోన నవ్వుకునే ఉంటుంది. ఆమె మంచినీళ్ల గ్లాసు నా ముందర పెట్టింది. గట గటా తాగేసి నేను గ్లాసు కిందపెట్టాను. ఆమె గ్లాసు తీసుకొని లోనికి వెళ్లిపోయింది.

ఆమెను చూడగానే ఎనిమిది సంవత్సరాలనాటి సంఘటనలు నా స్మృతిపథంలో మెరిశాయి. సన్నగా, మరపగా, ఎండి పాలిపోయిన తోటకూర కాడలా ఉందామె. ఇంకా పాతిక సంవత్సరాలైనా నిండకుండానే అప్పుడే ఆమె వదనంలో ముసలితనం గూడుకట్టుకున్నట్టుంది. ఇటువంటి ఆమె జ్ఞాపకాన్ని ధరరూపుడు, విద్యావంతుడు, ఉన్నత వంశస్థుడు అయిన వామనరావు పెళ్ళిచేసుకుంటు అప్రయత్నంగా నా ముక్కుమీదికి వేలుపోయినించుంది.

కాకినాడ కాలేజీలో చదువు కొంటున్న రోజుల్లో నాకూ వామనరావుకు స్నేహం కలిసింది. కాదు. మనసులు కలిశాయి. అతని విశాలమైన ఛాతీ, దబ్బపండులాంటి మేనిరంగు, కించులాంటి కంఠము, వెన్నలాంటి మనసు, విద్యుత్తువంటి గ్రహణ శక్తి, అన్నిటికీమించి ఆజానుబాహుడైన అతని భారీ విగ్రహం చూచి అతనితో స్నేహం చెయ్యకుండా ఎవరుండగలరు? కాలేజీలో ఏ కార్యక్రమం జరిగినా అతడు పాల్గొనకపోతే అది పూర్తిఅయినట్టుగాదు అతని ఉపన్యాసం లేకుండా కాలేజీలో ఏ సభా జరగ లేదు.

వామనరావు గ్రామీణ నేపథ్యం కలవాడు. కాని ఏం లాభం? పిల్లికి మూడో పిల్లవంటిది. తండ్రి అతని కాలి ఖర్చులకుకూడా సరిగా డబ్బు పంపేవాడు కాదు. తత్ఫలితంగా అతడు చాలా కష్టాలు పడి చదువుకొన్నాడు. అతనికి వచ్చిన మెరుగైన వంతస్థానంలో కాలేజీ యూనియన్ సెక్రటరికి పదవికి పోటీ చేశాడు. అతని ప్రత్యర్థులు సాధారణ ఎన్నికల్లోలాగే డబ్బు ధారాళంగా ఖర్చు పెట్టి పెద్ద అట్టపోస్టరు లేశారు కాని అతడు ఒక్క దమ్మిడీ కూడా ఖర్చుపెట్టలేదు. విద్యార్థు లెవరినీ కలుసుకొని తనకు ఓట్లివ్వమని అడగ లేదు. అసలతడు పోటీ చేస్తున్నట్టే చాలామందికి తెలియదు. ఎన్నికల ముందురోజున కామన్ ప్లాట్‌ఫారం మీద వామనరావు ఇంగ్లీషులో మంచినీటి ప్రవాహంలా మాట్లాడుతోంటే మా ప్రిన్సిపాల్ నోరుతెరిచి గుడ్లప్పగించి అలినికేసి తదేకంగా చూడ్డం నేనింకా మర్చిపోలేను. అతని ఉపన్యాసం అయిన తర్వాత ప్రిన్సిపాలు అతన్ని ప్రత్యేకంగా తన గదికి పిలుపించుకొని ఎంతో కొనియాడాడు ఆ సంవత్సరం కాలేజీ యూనియన్ సెక్రటరీగా వామనరావు ఎన్నికయ్యాడనే విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదనుకుంటాను.

దూరదృష్టవశాత్తూ వామనరావుకు కొన్ని సాంఘిక విషయాలమీద కొన్ని ఖచ్చితమైన అభిప్రాయాలు ఉన్నాయి. అతడు వాటి నెప్పుడూ దాచుకోకుండా ప్రతిసభలోనుప్రకటిస్తుండేవాడు. స్త్రీ స్వాతంత్ర్యాన్ని గురించి అంతర్వర్ణ వివాహాల గురించి, కట్నాల నిషేధావశ్యకతను గురించి చాలా చాలా చెబుతుండేవాడు. అతన్ని గౌరవించినట్టుగా మా కాలేజీ స్త్రీ విద్యార్థినులు మరెవరినీ గౌరవించేవారుకాదు. అందు కు చాలామంది విద్యార్థులకు అతనిమీద మాత్సర్యంకూడా ఉండేది.

ఒకనాడు కాలేజీలో జరిగిన ఒక చిన్న సంఘటన అతని భావి జీవిత గతిని నిర్ణయిస్తుందని ఎవరనుకున్నారు? బహుశా అటువంటి సంఘటనలే మానవులసత్యసంధతను, నీతి నిజాయితీని పరీక్షకు పెడతాయి కాబోలు.

బి. ఏ. ఆఖరి సంవత్సరం చదువుతున్న నాటి సంఘటన అది. ఒక నాటి సాయంత్రం కాలేజీలో డిబేటింగు జరుగుతోంది. వర్ణాంతర వివాహాల సమస్యమీద ఇరువైపులవారికి సంకుల వాగ్యుద్ధం జరుగుతోంది. వర్ణాంతర వివాహాలు మన పవిత్ర ప్రాచీన వ్యవస్థకి తీరని కళంకమని చాలామంది వక్తలు ముక్తకంఠంతో ఘోషించారు. వామనరావు వేదిక ఎక్కాడు. వర్ణాంతర వివాహాల ఆవశ్యకతను గురించి ఆవేశంలో అనర్గళంగా మాట్లాడేస్తున్నాడు. ఆ ఆవేశంలో అతడో ప్రకటన చేశాడు. అదే అతని జీవితగతిని మార్చివేసింది. ఆనాడు అతడా ప్రకటన చేసిఉండకపోతే, నేడు నేనీ పడకకుర్చీలో ముళ్ళమీద మాదిరిగా కూచునే బాధ తప్పిపోయి ఉండునుకదా. కాని అతడు ప్రకటన చేశాడు. తను ఏ వర్ణంలోని స్త్రీనయినా వివాహం చేసుకోడానికి సిద్ధంగా ఉన్నానని అయిదు వందలమంది విద్యార్థుల ముందు శపథం తీసుకున్నాడు.

ఇంతలో ఓ కొంటె విద్యార్థి లేచి "అయితే మా ఊళ్ళో ఓ భోగం వాళ్ళ అమ్మాయి ఉంది. పెళ్ళి చేసుకుంటావా?" అని అడిగాడు.

"వివాహంమీద ఆమెకు నమ్మకం కుదిరి, నన్ను పెళ్ళి చేసుకోవడానికి అంగీకరిస్తే తప్పకుండా చేసుకుంటాను" అన్నాడు వామనరావు.

సభలో పెద్ద కలకలం బయలుదేరింది. మూసైతే జారాడు కాని పెళ్ళయితే చేసుకుంటాడా అనుకున్నారు అంతా. నా మట్టుకు నేనుకూడా ఆ సమయంలో అలాగే అనుకున్నాను.

కాని ఆ మర్నాడు వామనరావు కాలేజికి కలవు పెట్టి ఆ కొంటె విద్యార్థిని తీసుకొని వాళ్ళ ఊరు వెళ్ళాడు. పాపం ఆ మెత్తని వృత్తిలో ఉండగా అకస్మాత్తుగా దబ్బుకేసి పోయిందట. కూతురు ఒక్కతే ఉంటోందట. ఆమెకు నా అన్నవా రెవరూ లేరట.

నిజానికి ఆమె చాలా అందవికారంగా ఉంటుంది. యౌవ్వనపు సహజ ఆకర్షణలేమీ ఆమె వద్ద అంతగా లేవు. వామనరావు ఆమెను ఒక్కటే ప్రశ్న సూటిగా అడిగాడు. "నీవు నన్ను వివాహం చేసుకుంటావా?"

ఏమిటి! ఆశ్చర్యం తట్టుకోలేకపోయింది. మాన్యులు వామనరావు ఆమెతో మాట్లాడుతున్నారు? తన ముందు నించొని మాటాడేస్తున్నారు? ఇంద్రుడా? చంద్రుడా? ఎవరైనా ఆమె ఊహకు తేలిపోలేక పోయింది. మధ్యవుకు కనియుంటలో ఈ రూపంతో ఈ వర్ణానికి రాశేసు కదా!... అసు నాలా సేపటి తరువాత తేరుకొని అటువంటిభాగ్యం నాకీ జన్మలో కలుగుతుందా ?" అన్నాడు నన్నుగా.

"తప్పకుండా కలుగుతుంది. నువ్వు ఒప్పుకుంటే ఇప్పుడే మన పెళ్ళి ఖాయం" అన్నాడతడు

అంతే.....ఆ పేళే అతడామెను కాకినాడతీసుకొచ్చాడు. ఆ మర్నాటి సాయంత్రం కాలేజీలో అందరి ఎదుటా ఆమె మెడలో మాలవేసి పెళ్ళి చేసుకున్నాడు. ప్రిన్సిపాల్ ఆ దంపతుల్ని దీవించాడు. లెక్చరర్లు ఆశీర్వదించారు. విద్యార్థులు విస్మయానందాలతో మూక్కుమీద వేలేసుకున్నారు. స్త్రీ విద్యార్థినులు అతన్ని చూచి కొంపం జాలిపడ్డారు.

ఆమెలో ఏం అందం వుందని, ఆకర్షణ ఉందని చేసుకున్నాడు. మరి తనేమో అగ్రకులంలోని వున్నతి వంశానికి చెందినవాడు కదా! సభలో ఏనో నోరు జారినంత మాత్రాన ఓ పతితను పెళ్ళిచేసుకోవడమేనా? ఇంతకీ ఈ పెళ్ళి ఎంతకాలం నిలుస్తుంది? తండ్రికి తెలుస్తే ఊరుకుంటాడా? ఈ దాంపత్యం చిరకాలముం దనుకోవడంకలకాదుకదా కల్లకూడా. ఇలా అని విద్యార్థులు రకరకాలుగా ఆ పెళ్ళిమీద వ్యాఖ్యానం చేశారు. నా మట్టుకు నేను కూడా అప్పుడు ఆ జట్టులోనే కలిసి అతన్ని చాలా తీవ్రంగా విమర్శించాను. "ఈ పెళ్ళి ఎంతో కాలం నిలవదు. ఆమె ఎవరితోనో లేచి పోతుంది. మధ్యలో నీకు పిచ్చెక్కుతుంది. ఇది ఖాయం" అని బల్లగుద్ది అతనిముఖం ముందర చెప్పాను. అతడు నాకేసిచూచి ఓ చిరునవ్వు నవ్వి ఊరుకున్నాడు.

ఆ తరువాత ఒక రోజున వాళ్ళ నాన్న దుడ్డుకర్రచేత పట్టుకొని వామనరావు ఉంటున్న ఇంటికి వచ్చాడు. అప్పుడు వాళ్లిద్దరి మధ్య చాలా గొడవలు జరిగాయి. తండ్రి కొడుకుని కోపంతో చితకొట్టాడు చివరికి పెళ్ళిపోతూ గర్జించాడు "ఆ భోగందాన్ని వొదిలి పెడితేనే ఆస్థిలో నీకు భాగం వస్తుంది. లేదా నీ జన్మలో నా గడప తొక్కడానికి వీల్లేదు" "నన్ను నమ్ముకున్న వాళ్ళను నట్టేట ముంచను. నీ ఆస్థి, ఇల్లు నాకు తృణప్రాయాలు"అన్నాడు వామనరావు తొణక్కుండా. అంతే. తండ్రి వెళ్ళిపోయాడు కొడుకును శపించుకుంటూ, వాడు తనకి పుట్టలేదనుకుంటూ.

పరీక్షలు దగ్గరపడుతున్నాయి తండ్రా డబ్బుపంపడు. ఇన్నిసంవత్సరాలు కష్టపడి చదివి, తీరా డిగ్రీ సంపాదించుకోకుండా జీవితంలో పలాయనవాదాన్ని వరించడమా? మేరు ధీర సమానుడైన వామనరావు కష్టాలకు వెరసి జీవితంలో వెనక్కి మళ్ళుతాడా? అలా ఎప్పటికీ జరగదు. వాస్తవానికి జరగలేదు కూడా.

తల్లి వచ్చి అతని గడ్డం పట్టుకొని బ్రతిమిలాడింది. "నిన్నేపంలాంటి నీకు బంగారంలాంటి పిల్ల నిచ్చి చేస్తాను. దాన్ని వొదిలి పెట్టు. దానికేం ధనమూ, విద్యా, అభిజాత్యమూ, అందమూ, చందమూ, పరువా, ప్రతిష్ఠా - ఏముందైనా? కాని అతడు ఒక్కటే చెప్పాడు" అమ్మా, నీ దృష్టిలో నీ కొడుకు దోషి. ఆ దోషిని క్షమించి, తిరిగి నీ కొడుకును నీలో కలుపుకోవడానికి సంసిద్ధురాలవౌతున్నావు. కాని పరిస్థితుల ప్రభావంవల్ల, దుర్భరదారిద్ర్య భావంవల్ల జీవితంలో కొన్ని అని వార్యమైన తప్పులు చేసిన నీ కోడలిని క్షమించడానికి నిరాకరిస్తున్నావు. స్వాతంత్ర్యంతో కూడుకున్న జీవన్మరణ సమస్యలు అయితే, అమ్మా! నన్ను క్షమించు నా మాట్టాడ అడ్డురాకూ అన్నాడు.

"నీకిష్టమైన భుక్తిగల పితృకాలపు బుద్ధులు ఆ పిడుగులతో కాని పోవులా" అని పోనాట్టుకొన్న కొడుకును గూపించుకుంటూ దుఃఖంతో తల్లి వెళ్ళిపోయింది.

తల్లిదండ్రుల్ని, సంఘాన్ని ఎదురించి అన్నదు వామనరావు, అతని భార్యపడిన అష్టకష్టాలను పరిగణనలోనికి తీసుకుంటే నలదమయంతులు అనుభవించిన కష్టాలు వారి ముందు ఏపాటివి? ఎలా అయితేనేం వామనరావు - మేరుధీర సమానుడైన వామనరావు-బి. ఏ. క్లాసులో పాసయ్యాడు. అతని ప్రతిభకు ఇదొక్క మచ్చుతునక మాత్రమే కాని అతని జీవితమే అతని గొప్పతనానికి ప్రత్యక్ష నిదర్శనం.

ఆ తరువాత వామనరావు ఏమయ్యాడో నాకు తెలీదు. బి ఏ పూర్తిఅయాకనే నేను జీవిత పోరాటంలో ప్రవేశించాను. ఈ మధ్య కాలంలో అతన్ని గురించిన సమాచారం తెలుసుకోడానికి నా మిత్రుల ద్వారా ఎంతో ప్రయత్నించాను. కాని ఆ ప్రయత్నంలో విఫలుణ్ణయ్యాను. నా జీవితంలో నిరాశ, నిస్పృహ తొంగి చూచినప్పుడల్లా వామనరావు కంటనీ స్మృతి పథంలోకి వచ్చేవాడు. అతన్ని స్మరించుకొని తిరిగి నాలో ఉత్సాహాన్ని పూరించుకునేవాణ్ణి. నా జీవితంలో ఇంత ప్రబలమైన ముద్రవేసిన వామనరావుని తిరిగి ఇన్నాళ్ళకు కలుసుకుంటున్నానంటే నా హృదయం ఆనందంతో పొంగులు వారుతోంది. అతని జీవితంలోని మూడో అధ్యాయాన్ని గురించి తెలుసుకోవాలని నా మనసు తహ తహ లాడుతోంది.

ఇలా గత సంఘటనలన్నీ నెమరు వేసుకుంటూ ఉండగా ఇంతలో జోడు చప్పుడు వేసుకుంటూ వామనరావు ఇంట్లోకి ప్రవేశించాడు.నన్ను చూచి చిరునవ్వు నవ్వి, "క్షమించాలి అనుకోకుండా ఆలస్యం అయింది. అకలియాత్ర కిదామరి ఆర్. డి ఓ.ని కలుసుకోవడానికి వెడితే అతడు లేకతిరిగి తిహసీల్‌దారుని కలుసుకొని అతనికి సాధ్యసాధ్యాలన్నీ వివరించి వచ్చేసరికి ఈ సమయమైంది" అన్నాడు. ఈ ఆకలియాత్రలు ఏమిటి? వీటివల్ల పుణ్యమా- పురుషార్థమా?ఏమి వస్తయ్? హాయిగా ఏ ఉత్తర హిందూదేశ పుణ్యక్షేత్ర యాత్రలో చేస్తే పుణ్యమూ, పురుషార్థమూ రెండూ కలిసి వచ్చేవికదా అని లోలోన అనుకొని, "అలాగా" అన్నాను పైకి.

గోడలనించి నిలబెట్టి వున్న నులక మంచాన్ని నా దగ్గర కీడ్చుకొచ్చి అతడు దానిమీద కూచున్నాడు. కుశల ప్రశ్నలన్నీ అడిగి "అయితే ఇప్పుడేం చేస్తున్నావ్" అన్నాడు.

"కలకత్తాలో బర్మాషెల్ కంపెనీలో అసిస్టెంటు మానేజరుగా ఉంటున్నాను" చెప్పాను.

"జీతం ఏమాత్రం?"

"అన్నీ కలుపుకొని ఏడొందలొస్తయ్"

"అదృష్టవంతుడివి" అన్నాడు.

నిజంగా పెద్దల వెన్నుదన్నులు లేకపోతే ఐ ఆర్ మ్యాషెల్ లో నాకీ ఉద్యోగం వచ్చేదేనా? నా కంటే పెద్ద చదువులు చదివిన వాళ్ళు, విదేశాలుకూడా వెళ్ళి చదువు కొచ్చిన వాళ్ళు ఎంతమంది నాకంటే చిన్న ఉద్యోగాలు చెయ్యడంలేదు? త్వరలోనే నేను మానేజరుగా కూడా ప్రమోట్ చేయబడుతున్నాను.

ఏ స్త్రీ జీవితం సుఖమయం కాకపోయినా అనుకుంటా? లేక ఆమె ఎంతో సంతృప్తిపడుతుందేమో?

అతడు లోపలకు వెళ్ళి ముగ్గురు పిల్లల్ని తీసుకొచ్చాడు, ఉయ్యాలలోని కుర్రాణ్ణి ఎత్తుకొని ముద్దు పెట్టుకుంటూ పిల్లల్ని నాకు పరిచయం చేశాడు నేను పిల్లల్ని దగ్గరకు పిలిచి మాట్లాడాను. వాళ్ళు నన్నుచూసి నా దగ్గర కొచ్చి చాలా కబుర్లు చెప్పారు. తండ్రిలాగే వాళ్లూ తెలివైన వాళ్ళని తెలుసుకోవడానికి నాకు ఎంతో సేపు పట్టలేదు.

"మొత్తంమీద నలుగురు పిల్లలకు తండ్రివయ్యావు అప్పుడే" అన్నాను తిరిగి సంభాషణకు ఉపక్రమిస్తూ.

ఎత్తుకున్న కుర్రాణ్ణి చూపించి "వీడు పుట్టకముందు స్టెరిలైజేషన్ చేయించుకుందా మనుకున్నాను. ఇలా అనుకుంటూ ఉండగానే వీడు తల్లిగర్భాన పడిపోయాడు. దారిద్ర్యాన్ని అనుభవించేవాళ్ళు పిల్లల సంఖ్యను పరిమితం చేసుకొని ఉన్న దాంట్లోనే సాధ్యమయినంత ఐశ్వర్యంగా జీవితాన్ని గడపడానికి ఏ రాష్ట్రం చేసుకోవాలికదా మరి" అన్నాడు నావేపు 'ఏమంటావు?' అన్నట్లు చూస్తూ.

"అరే! వీడికి ఈ పోయే కాలపు బుద్ధులేమిటి? పిల్లలు పుట్టడం, పుట్టకను అరికట్టడం మనచేతుల్లోఉందా? అంతా ఆ పరమేశ్వరుడి ఇచ్ఛ కాని" అని అనుకుంటూ ఉండగా ఇంతలో అతని భార్య రెండు గ్లాసులతో కాఫీ తీసుకొచ్చి మా ముందు పెట్టింది.

అతడు నన్ను చూపించి, "వీడు నా క్లాస్‌మేట్ మధుసూదనరావు. గుర్తు పట్టావా?" అన్నాడు భార్యతో.

ఆవిడ రెండు చేతులూ ఎత్తి నాకు నమస్కారం పెట్టింది. "క్షమించాలి, నేను మిమ్మల్ని ఆనవాలు పట్టలేకపోయాను. ఇందాకట్నుంచి ఎవరో అనుకుంటున్నాను" అని నొచ్చుకుంది.

నేను ప్రతి నమస్కారం చేసి, "మళ్ళీ మీ ఇద్దర్నీ ఇంతకాలానికి చూడగలిగినందుకు చాలా సంతోషంగా ఉందండీ" అన్నాను ఊపిరి బిగపట్టుకొని.

కాఫీ గ్లాసులు తీసుకొని ఆవిడ లోని కెళ్ళింది.

గడియారం అయిదు కొట్టింది

"అలా గోదావరి గట్టుకు వెడదాం" అన్నాడతడు.

"నేనిప్పుడు పోలవరం పోవాలి బస్సు స్టాండుకు వెడతాను" అని చెప్పాను.

"ఈ రాత్రికి ఇక్కడ ఉండి రేపు ఉదయమే వెడుదువుగాని, ఒక్కరూ పూటలో మించిపోయిందే ముంది?" అన్నాడు.

అతని వినయాలు తెలుసుకుందామనే తహతహలాడుతో "సరే పద గోదావరి గట్టుకు వెడదాం" అన్నాను.

ఇద్దరం కలిసి సందుగొందులు దాటి మెయిన్ రోడ్డెక్కి కాబోపక్క సందుమీదుగా గోదావరి గట్టెక్కాం. చల్లటి గోదావరిగాలులు ఒళ్ళు పులకరించి పలకరిస్తుండగా నెమ్మదిగా నడిచి రైలువంతెన దగ్గరకు చేరుకున్నాం. గట్టుదిగి వంతెన కింద గోదావరి నీటిముందు, తుమ్మచెట్లు నీడల ఒడిలో పచ్చిక తివాచీ మీద కూచున్నాం.

ప్రకృతి అంతటా నిశ్శబ్దాన్ని పాలిస్తోంది. దూరాన గోప్పాపు క్షేత్ర దేవాలయంలోని గంటల అంతిమ తరంగాల్ని వాయువులు సన్నగా మోసుకొస్తున్నై. అస్తమిస్తున్న సూర్యుని కెంపు కిరణాలు గోదావరిలో ప్రతిఫలించి వింత కాంతుల్ని వెదజల్లుతున్నై. రైలు వంతెన దాటడానికి అనువుగా పడవ తెరచాపని దింపుతున్న పడవ కళాసుల కేకలు దూరంనించి సన్నగా వినిపిస్తున్నై. అల్లంత దూరాన నదిలో ఓ జాలరి బేపలు పడుకున్నాడు అతనికి దాపులోనే నీటి కొంగలు కొన్ని గుటకలు మింగుకున్నై.

"మరి నువ్వీ రాజకీయాల్లో దిగి ఎంతకాలమైంది" అడిగాను నిశ్శబ్ద ప్రకృతిని చీల్చుకుంటూ.

అడిగానేకాని నాకు రాజకీయాలంటే తలనొప్పి. అంచేత విషయాల్లోకి వెళ్ళకుండా విషయం మార్చాను. "మీ దాంపత్యం విచ్ఛిన్నమై తీరుతుందని ఆ నాడే బల్లగుద్ది చెప్పాను. చేసే కాదు. అంతా అలాగే అనుకున్నాం. కాని నువ్వు చరిత్రను సృష్టించావు" అన్నాను తలగోంచుకొని.

"ఆమెలోని సహనము, ఓర్పు, తెలివి తేటలు ఇవే మా దాంపత్య జీవనాన్ని సుఖమయం చేశాయి. ఆమెకు చదువు చెప్పాను. ప్రపంచాన్ని అర్థంచేసుకునే స్థితికి తెచ్చాను. విశాల దృక్పథం అలవర్చుకున్న ఏ స్త్రీ జీవితం సుఖమయం కాకపోయినా అనుకుంటా? లేక ఆమె ఎంతో సంతృప్తిపడుతుందేమో?" అని అడిగాను నా తరువాత ఆ ప్రశ్నను తిరిగి సంధించాడు.

"ఆమెకు నా పేరుమీద ఆస్తులు రాసివ్వడం, ఆమె పేరుమీద ఇల్లు కట్టించడం, ఆమెకు ఇష్టమైన పుస్తకాలు కొనడం, ఆమెకు ఇష్టమైన సినిమాలు చూడడం, ఆమెకు ఇష్టమైన పనులు చేయడం, ఆమెకు ఇష్టమైన వారితో కలుసుకోవడం, ఆమెకు ఇష్టమైన ప్రదేశాలు చూడడం, ఆమెకు ఇష్టమైన ఆహారం తినడం, ఆమెకు ఇష్టమైన ఆటలు ఆడడం, ఆమెకు ఇష్టమైన పాటలు పాడడం, ఆమెకు ఇష్టమైన పుస్తకాలు చదవ